విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 10, జూలై 2025

వరుస చోరీలతో ప్రజలు బెంబేలు

- రెచ్చిపోతున్న దొంగలు
- పోలీసులకు సవాల్‌గా మారిన ఘటనలు
- కనిపించని నిఘా వ్యవస్థ

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: మండలంలో వరుస చోరీ ఘటనలు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. రోజురోజుకు పెరిగిపోతున్న చోరీలతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. దొంగలు చోరీలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్‌గా మారారు. కొన్ని చోరీ ఘటనలు పోలీసుల దృష్టికి వచ్చిన రానివి చాలా ఉన్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పోలీస్ నిఘా పెద్దగా లేకపోవడంతో దొంగలకు కలిసి వస్తున్నది. మండలంలోని ఆయా గ్రామాలలోరెండు వారాలలోపు దాదాపు ఆరు దొంగతనాలు జరగగా ఒకటి మాత్రమే పోలీసుల దృష్టికి వచ్చి కేసు నమోదు అయినట్లు సమాచారం. అది కూడా పెద్ద మొత్తంలో బంగారు నగదు చోరీ కావడంతో తప్పనిసరిగా పోలీసులు కేసు నమోదు చేశారు. చోరీలలో మూడు ప్రభుత్వానికి నష్టం కలిగించేవేగా ఉన్నాయి. రెండు వారాల కిందట నాయుని పల్లి గ్రామ పరిధిలో, తుమ్మలపెంట గ్రామంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ధ్వంసం చేసి విలువైన రాగి కడ్డీని ఎత్తుకెళ్లాగా, అబ్దుల్లాపురం లోని కళ్యాణ్ కుంటలో ప్రభుత్వ మోటారుకు సంబంధించిన 150 మీటర్ల విద్యుత్ వైర్‌ను దొంగలు ఎత్తుకె ళ్లారు. అలాగే మదనంతపురంలో గొర్రె పిల్లల చోరీ, రెండు రోజుల కిందట కలవటాలలో భారీగా బంగారు నగదు చోరీ, తిమ్మనాయునిపేటలో మొహరం వేడుకల సందర్భంగా రాత్రి సమయంలో మూడు మోటార్ సైకిల్స్ గుర్తుతెలియని దొంగలు ఎత్తుకు వెళ్లారు. రెండు మూడు నెలల కిందట మండల కేంద్రంలో ఓ ఇంట్లో చోరీ, మరో చోట 20 గొర్రెల దొంగతనం, హనుమంతకుండంలోని రైస్ మిల్లులోని ట్రాక్టర్ ఇంజన్ చోరీ, తిమ్మనాయుని పేట పరిధిలో 12 మంది రైతులకు చెందిన విద్యుత్ మోటార్ల వైర్లను చోరీ తదితర ఘటనలు చోటు చేసుకున్నాయి. చాలా గ్రామాల పరిధిలో గనులు, వ్యవసాయ బోర్ల విలువైన రాగి కడ్డీలను గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన లు ఉన్న పోలీసుల దృష్టికి రావడం లేదు. గతంలో మండల కేంద్రంలో జరిగిన ఓ పెద్ద చోరీ ఘటనను నేటి వరకు పోలీసులు దొంగల ఆచూకీ కనుగొనలేకపోయారు. ఇప్పటికైనా పోలీసులు నిఘా పెంచి దొంగతనాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టి ప్రజలకు భరోసా కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

చోరీ ఇంటివద్ద డాగ్ స్క్వాడ్ (ఫైల్ ఫోటో)

ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

విశాలాంధ్ర - మహానంది : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు పిలుపునిచ్చారు. దేశంలో రాష్ట్రంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఎద్దేవా చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ పేద ప్రజలపై పన్నుల భారం వేస్తున్న ప్రభుత్వాలపై సిపిఐ పోరుకు సిద్ధమైందన్నారు. బుధవారం మహానంది సిపిఐ 11వ మండల మహాస భలు బుక్కాపురం గ్రామంలో భారీగా ప్రదర్శన నిర్వహించి సిపిఐ మండల కార్యదర్శి ఆర్.సామెల్ అధ్యక్షతన మహాసభ నిర్వహించారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్ ,ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు పి.మురళీధర్, సిపిఐ సీనియర్ నాయకులు, రాజేశ్వరయ్య, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సోమన్న ఏఐటియుసి రాష్ట్ర నాయకులు ఎం.రమేష్ బాబు సిపిఐ సీనియర్ నాయకులు సంజీవులు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి శివయ్య పాల్గొన్నారు. సిపిఐ నాయకులు శ్రీనివాసులు గురుమూర్తి దస్తగిరి చెంచు లచ్చమ్మ లక్ష్మీదేవి రాజేశ్వరయ్య రామేశ్వరయ్య ఎస్కే రజియా, శివమ్మ పార్వతమ్మ, ఎస్.కె మల్లిక మంజుల వెంకట లచ్చమ్మ మారెడ్డి మహానంది ఎం.శివమ్మ దాదాపు వందలాది మంది పాల్గొన్నారు.అనంతరం సిపిఐ మహానంది మండల సమితి కార్యదర్శిగా ఆర్.సామేలు సహాయ కార్యదర్శులుగా ఎం.రామేశ్వరయ్య, శ్రీనివాసులు తోపాటు 11మందితో ఈకగ్రీవంగా మండల సమితిని ఎన్నుకున్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్..

విశాలాంధ్ర - రుద్రవరం : పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.9,980నగదును స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎస్ఐ మహమ్మద్ రఫీ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని నక్కలదిన్నె గ్రామానికి సమీపంలో ఉన్న లాలాయి పేటలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయడం జరిగిందన్నారు. ఈ దాడిలో ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.9,980 నగదును స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

జిల్లాస్థాయి చదరంగం పోటీల్లో విద్యార్థి ప్రతిభ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఈనెల జులై 6వ తారీఖున నెరవాటి పాఠశాల నందు నిర్వహించిన జిల్లా స్థాయి చదరంగం పోటీలలో ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న భువన్ జై కార్తికేయ అండర్ 13 విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి రెండవ స్థానంలో నిలిచాడు. మచిలీపట్నంలో జరగబోయే స్టేట్ లెవెల్ చదరంగం పోటీ లకు ఎంపిక అవ్వడం జరిగింది. బుధవారం పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా విద్యార్థిని అభినందించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కోటి నాగేశ్వరరావు వైస్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

దళితులపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

విశాలాంధ్ర - డోన్ రూరల్: దళితులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం శ్రీనివాసులు మాదిగ అన్నారు. బుధవారం డిఎస్పీ శ్రీనివాసులుకు బాధితులు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గంధం శ్రీనివాసులు మాదిగ మాట్లాడుతూ ప్యాపిలి మండల పరిధిలోని వెంగళపల్లి గ్రామంలో 7వ తేదీ పీర్ల పండుగ సందర్భంగా దళితులైన రాజేష్, బండి మహేష్, బండి మనోజ్ ,బండి ఆదిలక్ష్మిలపై కత్తులతో దాడి చేసి చంపడానికి ప్రయత్నం చేశారని. కులం పేరుతో నీచంగా దూషించి దుర్భాషలాడిన గొల్ల సాయి చరణ్, గొల్ల ధనుంజయ గొల్ల రామాంజనేయులు, గొల్ల రమేష్ లను ఎస్సీ ఎస్టీ ఆక్ట్ కింద అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు.డోన్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండి రాజేష్, బండి మహేష్ లకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఆర్పి మద్దిలేటి, మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు రాముడు, మాదిగ బాల రంగన్న, మాదిగ రంగన్న మాదిగ బాలు,మాదిగ ఆదినారాయణ,తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని శెట్టివీడు గ్రామ సమీపంలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు మండలం లోని గొడెగనూరుకు చెందిన ఏసోబ్,తమ బంధువైన కడప జిల్లా చాపాడు మండలం బద్రిపల్లెకు చెందిన మార్కులు తన ద్విచక్ర వాహనంలో చాగలమర్రికి వస్తుండగా, చాగలమర్రి నుండి మండలం లోని చెంచుగూడెంకు చెందిన నవతేజ్ ద్విచక్ర వాహనంలో తమ స్వగ్రామానికి వెలుతుండగా శెట్టివీడు గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఒక ద్విచక్ర వాహనంలోలోని ఏసోబ్,మార్కులు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ వారిని 108లో చాగలమర్రి పట్టణం లోని కేరళ వైద్యశాలకు తరలించారు. గాయపడ్డ వారి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం నంద్యాలకు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వైద్యశాలకు చేరుకొని విచారణ చేపట్టారు.

నేడు మంత్రి కొలిమిగుండ్లకు రాక..

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల: రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి గురువారం కొలిమిగుండ్లకు విచ్చేస్తున్నట్లు మండల టిడిపి సమన్వయకర్త కోటపాడు శివరామి రెడ్డి బుధవారం తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలతో మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాల నందు నిర్వహించే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు మంత్రి బిసి ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఆహ్వానం మేరకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమావేశానికి హాజరవుతారని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమావేశానికి తప్పకుండా హాజరై జయప్రదం చేయాలని కోరారు.

మీ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - వెలుగోడు : మీ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అపుడే రోగాలు దరిచేరవని ఎంపిడిఓ మధుసూ దన రెడ్డి తెలిపారు. మండలంలోని వేల్పనూరు గ్రామంలో బుధవారం పరిసరాల పరిశుభ్రత పై ఎంపిడిఓ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సర్దార్, గ్రామకార్యదర్శి, డిప్యూటీ ఎంపిడిఓ నరసింహా రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-అవుకు: మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని జిల్లా యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ట్రెజరర్ వెంకటేశ్వరమ్మ అన్నారు. దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారము స్టేటీ యూనియన్ నాయకుల పిలుపుమేరకు మెడికల్ హెల్త్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి అని వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేసి తహసిల్దార్ మల్లికార్జున రెడ్డికి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి హెల్త్ అసిస్టెంట్, సెకండ్ ఏఎన్ఎం లను పూర్వ సబ్ సెంటర్ లకు పంపాలని అన్నారు. సచివాలయంలో గ్రేడ్ 3ఏఎన్ఎంలుగా పనిచేస్తున్న వారిని వైద్య ఆరోగ్య శాఖలో విలీనం చేయాలని అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న వారిని పర్మినెంట్ చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని అన్నారు. పిఆర్సి కమిటీ నియమించి అయ్యారు వెంటనే ఇవ్వాలని పెండింగ్లో ఉన్న డిఎ లను చెల్లించాలని అన్నారు. ఫీల్డ్ సిబ్బందికి ఎఫ్ ఆర్ ఎస్ రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జోష్న, సరస్వతి,దానమ్మ, శారద, సునీత, ఆకుమల్ల, అవుకు, ఉప్పలపాడు ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, బుక్ కీపర్లు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక ద్రోహి బీజేపీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : ఎన్నో పోరాటాలు త్యాగాలతో సాధించుకున్న 44కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చి తన మిత్రులు ఆదాని, అంబానీలకు చుట్టాలుగా చట్టాలను చేస్తూ కార్మికుల శ్రమను కార్పొరేట్ల దగ్గర మోకరింపజేసే లేబర్ కోడులు రద్దు చేయలని, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, కార్మికులు, కష్టజీవులు, రైతులు పోరాడి సాధించుకున్న చట్టాలను రద్దు చేస్తే సహించేది లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజులు హెచ్చరించారు. బుధవారం దేశవ్యాప్త కార్మిక సమ్మెలో భాగంగా నంద్యాల పట్టణంలో పట్టణ కార్యదర్శులు శ్రీనివాసులు, లక్ష్మణ అధ్యక్షతన మార్కెట్ యార్డ్ నుండి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం రమేష్ బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగరాజులు హాజరై మాట్లాడుతూ దేశంలోని పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కేంద్రంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక లేబర్ కోడు తెచ్చిందని, వీటిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు సమ్మె శిబిరాల వద్దకు వచ్చి అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. మున్సిపల్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారిసమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని, ఇలాగే కొనసాగిస్తే సమ్మె సైరన్ మోగిస్తామని వారు హెచ్చరించారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర పార్లమెంటులో చట్టం చేయాలని, ఉపాధి హామీ జాబుకార్డు ఉన్న ప్రతి కుటుంబానికి రెండు వందల రోజులు పని దినాలు కల్పించి, రోజు వేతనం 600 ఇవ్వాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, అన్నదాత సుఖీభవ రూ.20వేలు రైతుల అకౌంట్లో జమ చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలు పరిష్కారం చేయని యెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు భూమన శ్రీనివాసులు, ప్రసాదు, సీపీఐ పట్టణ నాయకులు హరి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

బేతంచర్ల : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బేతంచర్ల పట్టణంలోని స్టేట్ బ్యాంక్ ముందు ఏఐటీయూసీ మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్, సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్, యన్నా, పట్టణ కార్యదర్శి పి.నాగరాజు, సీపీఐ సహాయ కార్యదర్శి డి.దస్తగిరి, ఏఐఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, ఆటో యూనియన్ కార్మిక నాయకులు పుల్లయ్య, రామాంజనేయులు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ,సీపీఐ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ మండల నాయ కులు ఎల్లకృష్ణ,మధు, భాస్కర్, ధనుంజయ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : కేంద్ర ప్రభుత్వం కార్మికుల రైతుల వ్యతిరేక విధానాలను విడనాడాలని ఏఐటీయూసీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ బాలకృష్ణ, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి,బయమ్మ, ఏఐటీయుసి ఆటో యూనియన్ మండల కార్యదర్శి చంటి, కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు.10 కేంద్ర కార్మిక సంఘాలు పిలుపుమేరకు సమ్మెకు మద్దతుగా వారు బుధవారం నిరసన చేపట్టారు. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ప్యాపిలి : అంగన్వాడి, ఆశ,కార ప్రభుత్వం వెట్టిచాకిరి చేయించుకుని దీనికి తగ్గట్టుగా వేతనం ఇవ్వలేదని తక్షణమే అంగన్వాడి, ఆశ, కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు వెంకటేష్, సిపిఐ మండల కార్యదర్శి మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బస్టాండ్ ఆవరణంలో దేశవ్యాప్త సార్వత్క సమ్మెలో భాగంగా మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు భాను నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు రామచంద్రుడు, వలి, ఏఐటియుసి హమాలీ సంఘం శ్రీనివాసులు, ఆశ అంగన్వాడి టీచర్స్ పుష్పవతి, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : దేశవ్యాప్తంగా ఉద్యోగుల కార్మిక కర్షక యువత విద్యార్థి ప్రజా హక్కులను హరిస్తే కేంద్ర ప్రభుత్వానికి పతనం తప్పదని ఏఐటియుసి నంద్యాల జిల్లా అధ్యక్షులు వి.రఘురామమూర్తి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం పట్టణంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశ వ్యాప్తసార్వత్రిక సమ్మె విజయవంతమైంది. ఈ సమ్మెకు సిపిఐ పట్టణ సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సార్వత్రిక సమ్మెలో కార్మికులు నాగేంద్ర, రాముడు ,నాగరాజు ,శంకర్ నాయుడు, నాగేశ్వరావు, షఫీ ,అన్వర్ ,జగదీష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

అవుకు : ఉద్యోగుల కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి అని ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ అన్నారు. బుధవారం కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు అవుకు పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం సభను ఏర్పాటు చేశారు. ఏఐటీయూసీ మండల అధ్యక్షులు నాగాంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శివ బాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బాల ఉసేని, వెంకటేశ్వర్లు, కిట్టు, చిన్నమ్మ, నరసింహులు, పుల్లయ్య, కిషోర్, ఆటో కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూలు ఆయాలు పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేసేంతవరకు పోరాటం ఆగదు

విశాలాంధ్ర-డోన్ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం సరేంద్ర మోడీ పతనం కాక తప్పదని ఏఐటియుసి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రాధాకృష్ణ, ఏఐటియుసి డోన్ నియోజకవర్గం అధ్యక్ష, కార్యదర్శులు అన్వర్ అబ్బాస్ అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జులేఖ హెచ్చరించారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పిలుపులో భాగంగా డోన్‌లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాత బస్టాండ్ సమైక్య ఆంధ్ర కట్ట దగ్గర జరిగిన సమ్మెను ఉద్దేశించి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న 44 కార్మిక సంక్షేమ చట్టాలను 4 కోడ్స్‌గా తీసుకొని వచ్చి కార్మిక హక్కులను హరించివేసి కార్పొరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా చట్టాలు చేస్తే ప్రధాని నరేంద్ర మోడీ కార్మిక ద్రోహిగా మిగులుతారని ఆగ్రహించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలైన రైల్వే, ఇన్సూరెన్స్, ఎల్ఐసి, బ్యాంకింగ్, టెలిఫోన్,ఓడరేవులు, విమానాశ్రయాలు జాతీయ రహదారులు రక్షణ రంగం విశాఖ ఉక్కు అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించి ఉద్యోగుల కడుపుకొట్టారని దేశ సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు కావు కావు మంటూ కమలనాధులు సాగిలపడడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అనుబంధ యూనియన్ల నాయకులు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ డోన్ నియోజకవర్గం అధ్యక్ష కార్యదర్శులు పుల్లయ్య,సురేంద్ర, ఆటో యూనియన్ డోన్ నియోజకవర్గం అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, శ్రీరాములు, హమాలి యూనియన్ నాయకులు భాస్కర్, కృష్ణ, సుంకన్న, కొండయ్య, బోడెన్న, చిన్న వ్యాపారస్తుల సంఘం నాయకులు శ్రీనివాసులు, రవి, రాజు, అంగన్వాడీ యూనియన్ డోన్ ప్రాజెక్ట్ నాయకురాలు మల్లికా, స్వర్ణలత,రమణమ్మ,మంగమ్మ, ఆశా వర్కర్ శ్నాయకులు ఉమా, హుస్సేన్ బి,రాణి, మున్సిపల్ రంగం నాయకులు చంద్ర, గౌస్,యోహాన్, సురేష్,సంజీవ, అజయ్ రెడ్డి,ఏఐటీయూసీ శ్రేణులు వందలాది మంది సమ్మెలో పాల్గొన్నారు.

డిపో మేనేజర్‌కు వ్యతిరేకంగా నిరసన

విశాలాంధ్ర - బనగానపల్లె: ఆర్టీసీ డిపో మేనేజర్ వ్యతిరేకంగా డిపో నందు నేషనల్ మజుర్ యూనియన్ అసోసియేషన్ కమిటీ మేరకు బుధవారం రెండవ రోజు విధులు నిర్వహిస్తూ ఎర్రబాడ్జీలు ధరించి డిపో ట్రెజరర్ జి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం తెలిపారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డిపో మేనేజర్ ఏకపక్ష వైఖరికి నిర్లక్ష్య ధోరణికి, నిబంధనల వ్యతిరేకముగా తన సొంత ఏడీసినే సప్లింగ్ చేసి విరుద్ధంగా అమలకు చేయడం ప్రయాణికులకు విద్యార్థులకు రద్దీ కనుగుణంగా బస్సులు నడపకపోవడం, మెకానికులకు అధునాతన స్పేర్ పార్ట్స్ తెప్పించకపోవడం వంటి కారణాలకు వ్యతిరేకంగా ఎర్రబ్యాడ్జీలు ధరించి నిరసన చేసినట్లు తెలిపారు. ఎల్లయ్య జమ్ములయ్య ప్రహ్లాద కంబన్న లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు అర్హులు

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల అన్నదాతలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అందించబోయే అన్నదాత సుఖీభవ పథకానికి 12,238 మంది అర్హుల జాబితాలో ఉన్నారని మండల వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. అర్హుల జాబితా మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో మరియు ఆయా గ్రామాలలోని రైతు సేవ కేంద్రాలలో ప్రకటించడం జరిగిందని ఎవరైనా రైతులు జాబితాలో తమ పేర్లు లేకుంటే తక్షణమే వ్యవసాయ శాఖ కార్యాలయంలో గాని రైతు సేవ కేంద్రాలలో గాని సంప్రదించాలని వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈనెల 13వ తేదీ లోపు ఫైనల్ జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.

ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం

విశాలాంధ్ర - మిడుతూరు : ప్రజల ఆలోచనలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని మాస పేట, ఉప్పలదడియ, కలమందలపాడు గ్రామాల్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంవత్సరం పాలనలో అందించిన సంక్షేమ ఫలాలను వివరించారు. తహసిల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథ రామయ్య, మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్ ,టిడిపి మండల కన్వీనర్ కాతా రమేష్ రెడ్డి, టిడిపి నాయకులు కమతం వీరారెడ్డి కమతం రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహిళల గురించి తప్పుగా మాట్లాడితే ఉపేక్షించే ప్రసక్తే లేదు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : వైసిపి నేత మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డి కొవ్వూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఖండించారు. పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ వేమిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోలేక వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూస్తూ వ్యక్తిగత విమర్శలు చేయడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు.

తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - చాగలమర్రి : ఈ నెల 10న పట్టణం లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని హెచ్ఎం జీవయ్య,విద్యాకమిటీ చైర్మన్ జల్సా గౌస్‌లు కోరారు. ఈ సమావేశం స్థానిక పాఠశాలలో ఈ నెల 10న ఉదయం నిర్వహించటం జరుగుతుందని వారు పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి, విద్యావికాసం,తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందని వారు వివరించారు.కావున విద్యార్థుల తల్లిదండ్రులు అందరు హాజరు కావాలని కోరారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - ప్యాపిలి : టిడిపి పార్టీ అధికారంలోకి రాగానే పేదలకు ప్రభుత్వ పథకాలు అమలు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు చేసిందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఏనుగు మర్రి, ప్యాపిలి, పోతు దొడ్డి, గుడిపాడు గ్రామాలలో సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కోట్ల జయ సూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. పోతు దొడ్డి, గుడిపాడు గ్రామాలలో త్రాగునీటి సమస్య ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా తక్షణమే ఆయన స్పందించి త్వరలోనే త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తామని ఆయన గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు.టిడిపి నాయకులు లక్క సాగరం.లక్ష్మిరెడ్డి, డిసిఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వరరావు యాదవ్, మాజీ సింగల్ విండో చైర్మన్ ఎద్దుల దొడ్డి ప్రభాకర్ రెడ్డి, తొపెల. శ్రీనివాసులు,ఖాజాపీర, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వేదవతికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించండి

విశాలాంధ్ర -ఆలూరు: సీపీఐ ఆధ్వర్యంలో వేదవతి ప్రాజెక్టు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని, టీడీపీ జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు బీకేఎంయూ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్, సీఐటీయూ జిల్లా నాయకులు నారాయణస్వామిలు కోరారు. మంగళవారం ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ బడ్జెట్ వేదవతి ప్రాజెక్టుకు నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులు ప్రారంభించాలని, రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన నియోజకవర్గం ఆలూరు త్రాగునీటిక సైతం తుంగభద్ర దిగువ కాలువపై ఆధారపడి ఇక్కడ ప్రజల జీవిస్తున్నారు. కరువు కాటకాలకు నిలయముగా మారి, నియోజకవర్గంలో గూళ్యం దగ్గర వేదవతి ప్రాజెక్టు ఎత్తిపోతుల పథకాన్ని 8.5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించి 80 వేల ఎకరాలకు పైగా సాగునీరు, 200 గ్రామాలకు తాగనీరు అందించాలని నిపుణుల రూపకల్పన చేశారు. వేదావతి ప్రాజెక్టు పూర్తి చేసి, భూములకు సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించాలని. గత అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వాల మీద ఒత్తిడి చేసినప్పటికీ ప్రభుత్వాలు పాలకులు మారుతున్న ఈ ప్రాజెక్టు మాత్రం ఒక అడుగు ముందుకు సాగడం లేదన్నారు. ఈ ప్రాంత ప్రజానీకానికి తీరని అన్యాయం జరుగుతుందని, గత ఎన్నికల సమయంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలూరు ప్రజా గళం సభలో మాట్లాడుతూ అధికారంలో వచ్చిన వెంటనే 8.5 టీఎంసీల సామర్థ్యంతో వేదావతి ప్రాజెక్టు నిర్మించి 80 వేల ఎకరాలు పైగా సాగునీరు అందించకపోవడంతో పాటు 200 గ్రామాలకు రెండు మున్సిపాలిటీలకు త్రాగునీరు అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి ఒక సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ ప్రస్తుత బడ్జెట్ సమావేశంలో వేదవతి ప్రాజెక్టుకు ప్రాధాన్యత కల్పించి. నిధులు కేటాయించి నిలిచిపోయిన పనులను ప్రారంభించాలి. భూములు కోల్పోయిన రైతులకు మేరకైన నష్ట పరహారం ఇవ్వాలని కోరారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి చావల గోపాలు, ఏఐటియుసి తాలూకా కార్యదర్శి రంగన్న, సిద్దేశ్వర శాఖ కార్యదర్శి సిద్దలింగ, పెద్ద హెూతురు గ్రామ కార్యదర్శి రాముడు, ఉల్లిగప్ప, రామాంజి, మల్లి, రాముడు, తదితరులు పాల్గొన్నారు.

వెలుగులోకొచ్చిన.. దొంగ రిజిస్ట్రేషన్

మృతి చెందిన వారి స్థానంలో బతికున్న వారి పేర్లతో రిజిస్ట్రేషన్

ఏడుగురిపై కేసు నమోదు | ఐదుగురు అరెస్టు | పరారీలో ఇరువురు

విశాలాంధ్ర - కోడుమూరు : మీ కళ్ళెదుటే మీ ఆస్తి ఉన్నా.. మీ ఆస్తి మీకు తెలియకుండానే వేరొకరి చేతుల్లోకి వెళ్లి పోవచ్చు. ఆ ఆస్తి మరొకరి పేరును మారిపోవచ్చు .అసలు అది మీ ఆస్తి కాదని నమ్మించొచ్చు.. రిజిస్ట్రేషన్ శాఖలోని కొన్ని లొసుగులను అడ్డం పెట్టుకొని కొందరు తెగిస్తున్నారు. నకిలీ పత్రాలు సృష్టిస్తూ... అసలైన వ్యక్తులకు బదులు ఇతరులను చూపించి దొంగ రిజిస్ట్రేషన్లు చేయించేస్తున్నారు. ఏమిటి నమ్మకం కలగడం లేదా.. ఇవన్నీ నిజాలే.. కోడుమూరు పోలీస్ అధికారుల విచారణలో వెలుగు చూసిన పచ్చి నిజాలు. అధికారులు సైతం విస్తుపోయి నిందితులు చేసిన కుట్రలను బయటకు లాగుతూ.. బుధవారం సాయంత్రం కోడుమూరు సీఐ తబ్రేజ్, ఎస్ఐ డి.ఎర్రిస్వామిలు పత్రిక విలేకరులకు వెల్లడించిన వివరాల మేరకు... తప్పుడు పత్రాలతో తన ఆస్తి వేరొకరి పేరు మీద మారిపోయినట్లు గుర్తించిన కర్నూలుకు చెందిన కాకే లీలావతి మంగళవారం కోడుమూరు పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు. కోడుమూరు పట్టణంలోని బళ్లారి రోడ్డు హాస్పిటల్ ప్రాంతంలో 1984లో కాకే హనుమంతు కుమారులు కాకే నారాయణ, కాకే నాగరాజులు సర్వేనెంబర్ 100లో ఐదు సెంట్ల ప్లాట్‌కొని రిజిస్టర్ చేసుకున్నారు. అప్పటి నుంచి సదరు ప్లాటు వారి ఆధీనంలోనే ఉంది. కాలక్రమేనా 2013లో కాకి నారాయణ, 2014లో కాకే నాగరాజులు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ క్రమంలో గత కొంతకాలం కిందట కాకే నారాయణ భార్య లీలావతి వారికున్న ప్లాటును చూసేందుకు కోడుమూరుకు వచ్చారు. ప్లాట్ వద్దకు వెళ్లి పరిశీలిస్తుండగా అదే ప్రాంతంలో

కొలిమి పని చేయుచున్న రాజోలి రామ గిడ్డయ్య, నల్లబోతుల మద్దిలేటి అనే ఇద్దరు వ్యక్తులు ఆమె దగ్గరకు వచ్చి ఈ ప్లాట్ మేము కొన్నాము.. ఈ స్థలము మీది కాదు మాది అంటూ.. లీలావతిని భయభ్రాంతులకు గురిచేశారు. దీంతో లీలావతి డాక్యుమెంటు తీసుకొని కోడుమూరు పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసింది. కోడుమూరు ఎస్సై డీవై స్వామి, లీలావతి ఫిర్యాదు మేరకు విచారణ మొదలు పెట్టగా తీగ లాగితే డొంక కదిలింది అన్నట్లు మృతి చెందిన హనుమంతు కుమారులైన కాకే నారాయణ, కాకే నాగరాజులు బతికున్నట్లు వీరే వారని రిజిస్టర్ అధికారులను మభ్యపెట్టి నమ్మించి గుడికల్ గ్రామానికి చెందిన లోకన్న కుమారుడైన బోయ నాగరాజు, పెద్దనేలటూరు గ్రామానికి చెందిన బోయ లక్ష్మన్న కుమారుడు బోయ నారాయణలచే తప్పుడు ఆధారాలతో దొంగ రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ చేసేశారని తేలింది. దొంగ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఉన్న సూత్రధారులపై లోతుగా విచారించగా, కళ్లపరి సోమేశ్, బోయ మధు, రాజోలి రామ గిడ్డయ్య, బోయ నారాయణ, మాదాసు నాగేష్, బోయ నాగరాజు,విష్ణు అనే వ్యక్తులు మూకుమ్మడిగా 2023లో ప్లాటును ఇద్దరు వ్యక్తులకు విక్రయించినట్లు తెలిసింది. సదురు ప్లాట్లు ఇరువురికి దొంగ రిజిస్ట్రేషన్ చేయించి, వాటిని విక్రయించగా వచ్చిన రూ.18 లక్షలను సమానంగా పంచుకున్నట్లు నిర్ధారణ అయింది.దీంతో విచారణలో భాగంగా సేకరించిన ఆధారిత పత్రాలతో నిందితులను స్టేషన్‌కు పిలిపించి విచారించి, దొంగ రిజిస్ట్రేషన్ చేయించిన, అందుకు సహకరించిన,చనిపోయిన వ్యక్తుల స్థానంలో మేమే ప్లాటు యజమానులమంటూ రిజిస్ట్రేషన్ చేసిన వారిపైన మొత్తం 7మందిపై కేసు నమోదు చేసి, బుధవారం 5మంది నిందితులను అరెస్టు చేశారు.వీరిపై దొంగ రిజిస్ట్రేషన్ జరిగిన కేసుపై 135/2025 యు/ఎస్ 420,419, 467,468,471 ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి సెక్షన్ల మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ తరలిస్తున్నట్లు సిఐ,ఎస్ఐలు తెలియజేశారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని, ఈ కేసులో తదుపరి విచారణ నిమిత్తం మరికొందరు నిందితులను గుర్తించే అవకాశం ఉందని వారు వివరించారు.

ట్రాక్టర్ బ్యాటరీ చోరీ

విశాలాంధ్ర-హెూళగుంద: మండల కేంద్రంలో దిడ్డి వీధిలో ఇంటి ముందు ఆగి ఉన్న వ్యవసాయ ట్రాక్టర్ ఇంజన్‌లో ఉన్న బ్యాటరీని దొంగలు ఎత్తుకెళ్లాలని వార్డు మెంబర్ చిన్న మల్లయ్య బుధవారం తెలిపారు. రాత్రి వేళల్లో ఎవరో గుర్తు తెలియని దొంగలు బ్యాటరీ ఎత్తుకెళ్లారని ఉదయం వ్యవసాయ పని కోసం ట్రాక్టర్ వద్దకు వచ్చి చూస్తే బ్యాటరీ లేదని వాపోయాడు. ట్రాక్టర్ బ్యాటరీ బాక్సులు బద్దలు కొట్టి దొంగలు ఎత్తుకెళ్లారని వీధుల్లో 30 పావురాలను దొంగలు ఎత్తుకెళ్లారని అన్నారు. బ్యాటరీ విలువ రూ.10 వేలు ఉంటుందని, బ్యాటరీ ఎత్తుకు పోయారంటూ పోలీసుల దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. ఇంటి ముందర నిలిచి ఉన్న ట్రాక్టర్ బ్యాటరీని రాత్రి వేళలో దొంగలించడం పట్ల ప్రజలు ఆందోళన చెందారు. విద్యుత్ మోటర్లు, విద్యుత్ వైర్లు, వాహనాల్లో పెట్రోల్ దొంగతనాలు జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు.

కస్తూర్బా పాఠశాలకు మైక్ సెట్ విరాళం

విశాలాంధ్ర - కౌతాళం: మండల కేంద్రమైన కౌతాళంలోని కస్తూర్బా బాలి కల విద్యాలయమునకు బుధవారం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్న ఆలయ ఉప ప్రధాన అర్చకుడు మహాదేవప్ప స్వామి తన వంతుగా 25 వేల రూపాయలు విలువచేసే మైక్ సెట్‌ను పాఠశాల ప్రత్యేక అధికారి పుష్పలతకు విరాళంగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తనవంతుగా ఈ సహాయ సహ కారాన్ని అందించానన్నారు. అనంతరం మహాదేవప్ప స్వామిని పాఠశాల ప్రత్యేక అధికారిని, ఉపాధ్యాయ సిబ్బంది శాలువా పూల మాలతో సత్కరించారు. పాఠశాల అభివృద్ధికి దాత ముందుకు రావడం హర్షనీయమన్నారు. ప్రతి ఒక్కరూ బాలికల విద్యాభివృద్ధికి, పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ప్రిన్సిపాల్ కోరారు.

ఆధార్‌లేని అనాథ పిల్లల గుర్తింపు కొరకు సర్వే

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ఆదేశాల మేరకు ఆధార్‌కార్డు లేని అనాథలను పిల్లలను గుర్తించేందుకు ప్రత్యేక సర్వే చేస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సాథి కమిటీ సభ్యులు లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక బంగారు పేట మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించిన సాథి కమిటీ సభ్యులు అనంతరం సర్వేను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆధార్ గుర్తింపు లేనివారికి ఆధార్ కార్డులు ఇప్పించి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందేలా చేయడానికి స్పెషల్ ఆధార్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యా, వైద్యం, పునరావాసం, షెల్టర్ హెూమ్‌లలో ప్రవేశం కొరకు నిర్వహించే ఈ స్పెషల్ ఆధార్ డ్రైవ్ ఫర్ డిస్టిట్యూట్ చిల్డ్రన్ సర్వే కార్యక్రమం తల్లిదండ్రులేని అనాథలకు ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం సోషల్ వర్కర్ గీతావాణి, బాలల సంరక్షణ సాధికారిక అధికారి దీపా, రంగమ్మ, ఉపాధ్యాయులు రఘులు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా మిషన్‌లో శ్రీ చైతన్య విద్యార్థులు

విశాలాంధ్ర కర్నూలు ఎడ్యుకేషన్: పట్టణంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా శ్రీ చైతన్య శ్రీనగర్ కాలనీ బ్రాంచ్ కర్నూలు- శాఖ విద్యా ర్థులు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని ఆధ్వర్యంలో గ్రీన్ ఇండియా మిషన్ ర్యాలీ నిర్వహించి విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. పాఠశాల జోనల్ అధికారి జి.సురేష్, ప్రాంతీయ అధికారి రామాంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటడం ద్వారా పర్యావరణ బాధ్యత నిర్వర్తించి, భావితరాలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. ప్రిన్సిపాల్ సుహాసిని మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ బాధ్యతలను గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు మొక్కలు నాటండి - పర్యావరణం కాపాడండి, సేవ్ ప్లాంట్ - సేవ్ ప్లానెట్ అనే నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. రీజనల్ ఇంచార్జి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ సుహాసిని, అకడమిక్ డీన్ హుస్సేన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కష్టపడి పనిచేసే వారికే పార్టీలో గుర్తింపు

విశాలాంధ్ర - ఆస్పరి : కష్టపడి పనిచేసే వారికి వైసీపీలో గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి అన్నారు. బుధవారం బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ మండల స్థాయి విస్తృత సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధిష్టానం నుండి నూతనంగా ఎన్నికైన వైసిపి జిల్లా యూత్ వింగ్ కార్యదర్శిగా మసాలా ప్రకాష్, వైసీపీ జిల్లా పంచాయతీ రాజ్ జనరల్ సెక్రటరీ చిన్నహెూతురు సర్పంచ్ హరికృష్ణలు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షిని గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీని బలోపేతం చేసేందుకు మరింత కష్టపడి పని చేస్తామని, తమపై నమ్మకంతో మమ్మలను ఎంపిక చేసిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే భూసినే విరుపాక్షిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్‌కోడ్‌ల రద్దే ధ్యేయంగా...

కన్నెర్రజేసిన కార్మికులు

విశాలాంధ్ర - పత్తికొండ: కార్మికుల హక్కులను పరిరక్షించుకుందాం అని ఏపీ రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వి.రామచంద్రయ్య, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య లు పిలుపునిచ్చారు. బుధవారం దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పత్తికొండలో ఏఐటీయూసీ, సిఐటియు, ఏపీ రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి అంబేద్కర్ సర్కిల్ కూడలి వరకు ర్యాలీ చేపట్టి బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు నెట్టికంటయ్య, సీఐటీయూ మండల అధ్యక్షులు గోపాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.రామచంద్రయ్య మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాసే విధంగా మోడీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా కుదించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికులకు 8 గంటల పని విధానాన్ని యధావిధిగా కొనసాగించి, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసే ఆలోచనను ఉపసంహ రించుకుని కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర చట్టం తీసుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి రంగన్న, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబి రసూల్, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి.రాజా సాహెబ్, సిఐటియు జిల్లా నాయకులు వెంకటేశ్వర రెడ్డి, సీపీఐ పట్టణ కార్య దర్శి రామాంజ నేయులు, జిల్లా సమితి సభ్యులు గురుదాస్, కారన్న, సురేంద్ర కుమార్, సీఐటీయూ నాయకులు కాశీ, రవిచంద్ర, ఏఐటీయూసీ, సీఐటీయూ అనుబంధ వివిధ రంగాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హొళగుందలో..

ఎమ్మిగనూరులో వినూత్న ప్రదర్శన..

దేవనకొండలో..

ఆలూరులో..

పెద్దకడబూరులో..

ఆస్పరిలో..

ఆదోని రూరల్‌లో..

తుగ్గలిలో..

కోడుమూరులో..

మంత్రాలయం లో..

వెల్దుర్తిలో..

క్రిష్ణగిరిలో..

లేబర్ కోడ్లు రద్దు అయ్యేంతవరకు కార్మిక వర్గం పోరాడుతుందని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధ వారం కేంద్ర కార్మికసంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా కర్నూలు నగరంలో జిల్లా పరిషత్ కార్యా లయం నుండి రాజ్ విహార్ సెంటర్ మీదుగా కలెక్టర్ కార్యా లయం వరకు బారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం ఎదుట బారీ ఆందోళన చేపట్టారు. ఏఐటీయూసీ నగర కార్యదర్శి చంద్రశేఖర్, సిఐటియు ఓల్డ్ సిటీ కార్యదర్శి విజయ్ అధ్యక్షత వహించారు. ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి లలిత, శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ నిర్మలమ్మ, ఏఐబిఈ ఏ రాష్ట్ర నాయకులు నాగరాజు, జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రఘు బాబు, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు హనుమంత రెడ్డి, ఎల్ఐసీ యూనియన్ కార్యదర్శి సునియా కుమార్, బీఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూని యన్ నాయకులు రామరాజు, ఆదినారాయణ, బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియ నాయకులు రాజ శేఖర్, ఐఎఫ్‌టీయూ నాయకులు తిరుపాల్, నాగన్న, సీఐటీయూ నగర కార్యదర్శి సాయిబాబు, ఏఐటీయూసీ నగర అధ్యక్షులు వెంకటేష్, ఈశ్వర్, రాము, కృష్ణారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, నాగరాజు, పురుషోత్తం, రంగనాయకులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పులగం మద్దిలేటి, ఏసన్న, శివ పాల్గొని ప్రసంగించారు. ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.జగ న్నాథం, జిల్లా సహాయ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, ఏఐటీయూసీ నాయకులు రామాంజ నేయులు, రేణుక, రమిజాబీ, ఏఐవైఎఫ్ నాయ కులు కె.శ్రీనివాసులు, ఎం.బీసన్న, అఖిల్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రేణుకమ్మ, బాల దుర్గమ్మ, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు పార్వ తమ్మ, చౌడేశ్వరి, రుక్మిణి పాల్గొన్నారు.

- బ్యూరో కర్నూలు

కేంద్ర బడ్జెట్‌లో రూ.2.60 లక్షల కోట్లు కేటాయించాలి

విశాలాంధ్ర -వెల్దుర్తి: ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2 లక్షల 60 వేల కోట్లు కేటాయించాలని, 200 పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, ప్రాథమిక అవసరంగా అన్ని గ్రామీణ కుటుంబాలకు గృహ నిర్మాణం కల్పించాలని, భూమిలేని గ్రామీణ పేదలకు కుటుంబానికి రెండు ఎకరాల భూమి ఇవ్వాలని, పేదలకు ఆహార భద్రత కల్పించాలని, రేషన్ కార్డులో ఉన్న ప్రతి ఒక్కరికి 10 కేజీల బియ్యం ఇవ్వాలని, విద్యుత్ ప్రైవేటీకరణ ఆపాలని, స్మార్ట్ మీటర్లు ఉపయోగించే విధానం తీసివేయాలని, గిరిజన, దళితులపై జరుగుతున్న దాడులను ఆపాలని, కార్మికులకు తీసుకొస్తున్న లేబర్ కోడ్లను రద్దు చేయాలని, రైతులకు ఉరితాళ్లుగా మారుతున్న మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని, కౌలు రైతులకు చట్టం చేసి భద్రత కల్పించాలని, వ్యవసాయ కార్మికులకు, పేదలకు,కౌలుదారులకు నెలకు 10 వేల రూపాయలు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వామపక్ష వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు దేశవ్యాప్త సమ్మెకు మద్దతుగా గ్రామీణ హర్తాల్‌ను మండల

పరిధిలోని బోయిన పల్లె గ్రామంలో వ్యవసాయ కూలీలతో కలిసి హర్తల్ కార్యక్రమంలో భాగంగాఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, సీపీఐ మండల కార్యదర్శి టి.కృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకటేష్, శివలు, రైతులు నిర్వహించి. కేంద్రంలో 11 ఏళ్ల నుండి బిజెపి ప్రభుత్వం పరిపాలన చేస్తున్నదని, రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు, మహిళల చట్టాలను కాలరాస్తున్నారని, ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న చట్టాలను కూడా రద్దు చేసి, వాటి స్థానంలో కొత్త చట్టాలను తీసుకొచ్చి రైతులను, కార్మికులను, వ్యవసాయ కూలీల నడ్డి విరిచేలా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు ఈ దేశ సంపదను అప్పనంగా అప్పజెప్తున్నారని అన్నారు. దేశంలో పేదలకు ఉపయోగపడే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి,చాప కంద నీరులా నీరుగారిస్తూ, కుట్రలు చేసి ఎత్తివేసే ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టం రక్షణ కోసం ఎన్ని త్యాగాలకైనా సిద్ధపడాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు ఉరితాళ్ళులా తయారైన మూడు నల్ల చట్టాలు, కార్మికుల పొట్టలు కొట్టే నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సామాజిక భద్రత మరియు సంక్షేమ చర్యలను అందించడానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు సీపీఐ బృందం పాల్గొన్నారు.

టోల్ ప్లాజా వద్ద దొంగల హల్చల్

విశాలాంధ్ర - క్రిష్ణగిరి: అమకతాడు టోల్ ప్లాజా వద్ద రాత్రి వేళల్లో దొంగల హల్చల్ చేయడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్న సంఘటన 44వ జాతీయ రహదారిలో చోటుచేసుకుంది. గత నాలుగు రోజుల క్రితం రాత్రి వేళలో టోల్ గేట్ ప్రక్కన వాహనాన్ని నిలుపుకొని నిద్ర పోతుంటే దొంగలు లారీ ట్యాంక్ నుండి 200 లీటర్లు డీజిల్ దొంగిలించారు. డ్రైవర్ క్లీనర్ ఉదయం లేచి చూడగా డీజిల్ ట్యాంక్ ఖాళీగా ఉండడం చూసి, బోరున విలపించారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక వెళ్లి పోయారన్నారు. టోల్ గేట్ నుండి ఇరువైపులా అరకిలోమీటర్ దూరం లైట్లు ఉన్నాయి కానీ, అవి చాలా రోజుల నుండి వెలగడం లేదు. టోల్ గేటు యజమాన్యం నిర్లక్ష్యం కారణంగా దొంగతనాలకు తావు ఏర్పడిందన్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందు లకు పడుతున్నారు. గతంలో కూడా ఇక్కడ దొంగతనాలు జరగక పోలేదన్నారు. టోల్ వసూళ్లు మాత్రం మస్తుగా చేస్తున్నారు కాని సౌకర్యాలు మాత్రం శూన్యమని వాహనదారుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టోల్ గేట్ దగ్గర వాహనదారులకు నీటి సౌకర్యం, బాత్రూమ్‌లు, నిద్రపోవడానికి రూములు, లైట్లు,108 వాహనం సౌకర్యాలు ఉండాలన్నారు. ఇక్కడ ఒక్క సౌకర్యం సరిగా లేదని వారు తెలిపారు. హైవే అథారిటీ అధికారులు టోల్ గేట్ దగ్గర సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-పత్తికొండ: యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సహాయ సంచాలకులు మోహన విజయకుమార్, మండల వ్యవసాయ అధికారి వెంకటరాముడు తెలిపారు. బుధవారం పత్తికొండ పట్టణంలో ఎరువుల దుకాణాలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ఎరువుల దుకాణాలలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు యూరియా, ఎరువులు కొనుగోలు చేసిన వెంటనే తగిన రసీదు తీసుకోవాలని సూచించారు. దుకాణ యజమానులు ఎరువులను అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో యూరియాను గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

మహిళలను కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరైంది కాదు

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరి కాదని కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు తీవ్రంగా ఖండిస్తూ వైసీపీ నేతలపై మండి పద్దారు. మహిళలను లక్ష్యంగా చేస్తూ కొంత మంది వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. బుధవారం వారి గృహం నందు పత్రికల వారితో మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో మహిళలు ఉన్నారనే విషయాన్ని వైసిపి ముఖ్య నేతలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ దేశం, ఆ రాష్ట్రం ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందని మన పూర్వికులు చెప్పిన అక్షర సత్యాలను వైసీపీ పెద్దలు గ్రహించాలని సోమిశెట్టి వెంకటేశ్వర్లు హితవు పలికారు. మహిళలంటే వైసిపి నాయకులకు ఎందుకంత చులకనగా కనబడుతున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ప్రతి ఇంట్లో భార్య, అమ్మ, చెల్లి, కూతురు, ఆడ బిడ్డలు ఉంటారనే విషయాన్ని వైసీపీ అధినాయకత్వం గుర్తుపెట్టు కోవాలని సూచిస్తున్నా. ఏ మహిళల గురించైనా మాట్లాడేటప్పుడు వారిని కుటుంబంలో ఒక మహిళగా గుర్తుపెట్టుకొని మసులుకుంటారనే విషయాన్ని వైసీపీ నాయకులకు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా హితబోధ చేస్తారని భావిస్తున్నానని అన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తల్లి విజయ మ్మను, చెల్లెలు షర్మిలమ్మను, సొంత బాబాయి కూతురైన సునీతను కన్నతల్లిని సొంత ఆడబిడ్డలను అని చూడకుండా ఎంతో హీనాతి హీనంగా మహిళలు అని చూడకుండా స్వంత ఇంటి నుంచి వెళ్లగొట్టిన మహా ప్రబుద్ధుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు. 2024 ఎన్నికల్లో వైసీపీకి, ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి దేవుడు తగిన శాస్తి చేసి కేవలం 11 సీట్లకు పరిమితం చేశాడని తెలిపారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర - ఆస్పరి : కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రైవేట్ కళ్యాణమండపంలో వైయస్సార్సీపి మండల కన్వీనర్ బసవరాజు అధ్యక్షతన వైసీపీ మండల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పాల్గొని, మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు కూటమి పెద్దలు ఇచ్చిన హామీలన్నీ మోసపూరిత మేనని సంవత్సర కాలం పాలనలో స్పష్టమైందన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రవ్యాప్తంగా శాంతిభద్రతలు పూర్తిగా అదుపుతప్పాయన్నారు. తల్లికి వందనం పేరిట కొంతమంది తల్లుల బ్యాంకు ఖాతాలో మాత్రమే డబ్బులు జమ చేశారని ఆరోపించారు. హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసి ముఖ్యమంత్రి పరిపాలన కొనసాగిస్తు న్నాడని విమర్శించారు. అనంతరం చంద్రబాబు షూరిటీ.. మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ జిరాక్స్ కాపీలను విడుదల చేశారు. ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు ఎంత అప్పు ఉన్నారో తెలుసుకునేందుకు వైయస్సార్సీపీ శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి బాబు మోసాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ దొరబాబు, ఎంపీపీ సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, సింగిల్ విండో మాజీ చైర్మన్ కట్టెల గోవర్ధన్, వైస్ ఎంపీపీలు ప్రకాష్, రాజన్న గౌడ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు హరికృష్ణ, సీనియర్ నాయకులు దత్తాత్రేయ రెడ్డి, శివానంద, కట్టెల లక్ష్మీనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గుడిసే మహానంది, జిల్లా యూత్ వింగ్ కార్యదర్శి మసాల ప్రకాష్, తాలూక యూత్ అధ్యక్షులు దబ్బల అశోక్ నాయుడు, మాజీ డైరెక్టర్ బీటెక్ బద్రి, ఎంపీటీసీ రాధాకృష్ణ, సర్పంచ్‌లు పెద్దిరెడ్డి, వెంకటేష, నాయుడు, వేణుగోపాల్, బాలయ్య శెట్టి, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ రంగన్న, బాలరాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర కీలకం

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో ఎన్నికల ప్రక్రియలో బీఎల్‌వోల పాత్ర చాలా కీలకమైందని కర్నూలు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం స్థానిక ఎస్బిఐ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో బీఎల్‌లోలకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం అధ్వర్యంలో ఇండియన్ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమొక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్‌చే ఎన్నికల నిర్వహణపై బీఎల్‌వోలకు శిక్షణ ఇస్తున్నామని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నట్లు అన్నారు. ఎన్నికల సమయంలో బీఎల్‌వోలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బుధవారం నుండి 6 రోజులపాటు బీఎల్‌వోలకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఒక్కో రోజు 50 మంది చొప్పున 258 మందికి శిక్షణ ఇవ్వడం జరుగు తుందన్నారు. శిక్షణ అనంతరం 30 మార్కుల పరీక్ష పెట్టి, సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్‌లు సుబ్బన్న, మంజూరు బాష, ఆర్ఐ రాజు, సినియర్ అసిస్టెంట్ సాదిక్ పాల్గొన్నారు.

భక్తులకు మెరుగైన సౌకర్యాలు

విశాలాంధ్ర - మహానంది : మహానంది క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ఏ ఈఓ మధు తెలిపారు. బుధవారం తిరుమల తిరుపతి వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఓ శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వసతి గృహాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సిబ్బందికి సూచనలు జారి చేశామన్నారు.

వైద్యుల భర్తీ...

విశాలాంధ్ర - మిడుతూరు: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు రెండేళ్ల నుంచి ఖాళీగా ఉన్న స్త్రీ వ్యాధి నిపుణురాలుతో పాటు శస్త్ర చికిత్స వైద్యుల భర్తీ చేసినట్లు సిహెచ్ సి మెడికల్ ఆఫీసర్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ తిరుపతి తెలిపారు. బుధవారం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ జిల్లాలో సాధారణ బదిలీలలో భాగంగా ఓర్వకల్లు సామాజిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న జనరల్ సర్జన్ డాక్టర్ అశ్విని కుమార్ మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి, అవుకు హాస్పిటల్‌లో విధులు నిర్వహిస్తున్న స్త్రీ వ్యాధి నిపుణురాలు డాక్టర్ సుష్మ మిడుతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వచ్చి విధులు చేపట్టినట్లు డాక్టర్ తిరుపతి తెలిపారు. ఇకనుంచి మండలంలో ప్రసూతి సేవలు, శాస్త్ర చికిత్స సేవలు అందుబాటులోకి రానున్నట్లు వెల్లడించారు. మండల ప్రజలు సద్విని చేసుకోవాలని కోరారు.

సంజీవకుమార్‌కు బంగారు పథకం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : మాజీఎంపీ సంజీవకుమార్‌కు గవర్నర్ అబ్దుల్ అజీజ్ చేతుల మీదుగా బంగారు పథకం అందచేశారు. బుధవారం విజయవాడ లోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళా క్షేత్రం నందు ఆంధ్రా ప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ద్వారా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ శింగరి బంగారు పథకం అందుకున్నారు. 17వ లోకసభ సభ్యునిగా ఉన్న సమయములో డాక్టర్ సంజీవ్ కుమార్ కర్నూలు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అభివృద్ధి కొరకు కృషి చేసినందుకు ఈ గౌరవ సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సంజీవ్ కుమార్ గవర్నర్‌కి ధన్యవాదాలు తెలియజేశారు.

రైతులు యూరియాని ఎక్కువగా పొలాల్లో వేయొద్దు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని రైతులు వంట పొలాల్లో యూరియా ఎరువులు ఎక్కువ మోతాదులో వేయొద్దని మండల వ్యవసాయ అధికారి ఆనంద్ అన్నారు. ఆర్‌ఎస్‌కే కేంద్రంలో బుధవారం రైతులకు ఎరువు బస్తాలను మండల అధికారి ఆనంద్ లోక్ పంపిణీ చేసి, మాట్లాడుతూ రైతుల కోసం యూరియా సక్రమంగా అందిస్తామని ఎవరు ఆందోళన చందవద్దని కోరారు. అదనంగా యూరియా బస్తాలు పంపిణీకి ప్రతిపాదనలు ఉన్నతాధికారులకు అందించామని త్వరలో యూరియా బస్తాలు ఆయా ఆర్‌ఎస్కే కేంద్రాలకు చేరుకుంటాయని అన్నారు. యూరియాను అధికంగా ఉపయోగించడం వల్ల భూమి సారవంతంగా ఉండదనిపంటల దిగుబడి సక్రమంగా రాదని చీడ పురుగుల బాధ అధికమవుతుందనిపేర్కొన్నారు. కార్యక్రమంలో విరు పాక్షి, వీఏఏలు మణిశ్రీ, భారతి బాయ్, రామా నాయక్, ఎంపీఈఓ నరసింహులు రైతులు పాల్గొన్నారు.

నాగలూటి గ్రామంలో పొలం పిలుస్తుంది

విశాలాంధ్ర - మిడుతూరు: మండల పరిధిలోని నాగలూటీ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి పీరు నాయక్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏవో రైతులతో మాట్లాడుతూ సస్యరక్షణలో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. అదేవిధంగా ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన మొక్కజొన్న, పత్తి, మిరప, తదితర పంటలను ఆశించే చీడ పీడల నివారణ చర్యలకు తీసుకో వలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతుల జాబితాను రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేశారని, ఎవరైనా అర్హులు గా ఉండి జాబితాలో పేరు ఆగుపించని పక్షంలో రైతు భరోసా కేంద్రాలలో వినతి రూపంలో వినతి రూపంలో అందజేయాలని సూచించారు. ఏఈఓ మల్లికార్జున రెడ్డి, రైతు భరోసా సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయం అని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, రాష్ట్ర టిడిపి తెలుగు రైతు విభాగం అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి అన్నారు. బుధవారం మండలంపరిదిలోని గంగులపాడు,రాగిమాన్ దొడ్డి గ్రామలలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షుడు బసలదొడ్డి ఈరన్న అధ్వర్యంలో జరిగింది ముందుగా నాయకులు కార్యకర్తలు కలసి గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అనేవిషయం పైమహిళలును అడిగి తెలుసుకున్నారు. కొంత మంది మహిళలు తమ వార్డులల్లో కనీసం తాగునీరు లేక ఇక్కడ మహిళలు అల్లాడుపోతున్నా ఏ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు తమను పట్టించుకోవడం లేదని నాయకులను నిలదీశారు. అంతేకాకుండా గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు లేక రాత్రి వేళల్లో రోడ్లపైకి రావాలన్న జనం భయ పడుతున్నారని, ఏ ఒక్కరు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు ఏసేపు, నియోజకవర్గ టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షులు బాబురావు, సొసైటీ చైర్మన్లు మీసేవ ఆంజనేయులు, మీసేవ నరసప్ప, నాయకులు రాఘవేంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ నరసన్న, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు సమీపంలో మత్తు పదార్థాలు విక్రయిస్తే..

విశాలాంధ్ర - శిరివెళ్ల : గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలకు వంద మీటర్ల పరిధిలో లోపు ఉన్న కిరాణా షాపులను పాన్ షాపులను తనిఖీ చేశామని సీఐ దస్తగిరి బాబు తెలియజేశారు. సీఐ దస్తగిరి బాబు మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకు వంద మీటర్ల పరిధిలోపు ఉన్న కిరాణా షాపులలో పాన్ షాపులలో ఎలాంటి మత్తు పదార్థాలు కానీ లిక్కర్ సారా గంజాయి బీడీ సిగరెట్లు అమ్మకూడదు అని అలా అమ్మిన యెడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు అలాగే బీడీ సిగరెట్లు గుట్కా మత్తు పదార్థాలు అమ్మ రాదు అని తెలుపుతూ ఈరోజు శిరివెళ్ల సీఐ దస్తగిరి బాబు, పోలీస్ సిబ్బంది కలసి స్కూల్ పరిసర షాపులను తనిఖీలు చేయగా తనిఖీలలో ధూమపానం గుట్కా పాన్ మసాలా షాపు యజమానులకు సిఓపిటిపి చట్టం ద్వారా జరిమానా విధించడం జరిగిందన్నారు.

నిరూపిస్తే.. వెళ్లిపోతా..

- 110 సర్వే నంబర్ నీ పొలం అని రుజువు చేస్తావా
- డాక్టర్ మధుసూదనరావు, బొగ్గరపు నాగరాజులు పక్కా 420 గాళ్ళు
- నా స్థలం జోలికొస్తే ఆసుపత్రి వద్ద ధర్నా చేస్తా..
- కత్తి శ్రావణిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల పట్టణ శివారు రైతునగర్‌లోని 110 సర్వే నంబర్లో పొలం నాది కాదని నిరూపిస్తే పొలం నుంచి శాశ్వతంగా వెళ్లిపోతానని కత్తి శ్రావణిరెడ్డి ఛాలెంజ్ విసిరారు. రైతునగర్లోని 110సర్వే నంబర్లోని పొలంలో కత్తి శ్రావణి మీడియా సమావేశంలో డాక్టర్ మధుసూదన రావుకు ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొద్దిరోజుల క్రితం తనపై ఒక పత్రికలో కత్తి శ్రావణి 30 కోట్ల విలు వైన స్థలం కబ్జా చేసిందని, కోర్టులో కేసులున్నాయని, పరువు నష్టం దావాలున్నా యని, అక్రమంగా కబ్జా చేసి బోరు, సిసి కెమెరాలు ఏర్పాటు చేశారని వార్తలు వచ్చాయన్నారు. కత్తి శ్రావణికి కబ్జా చేసే ధైర్యం లేదని, వాస్తవాలు చెప్పే ధైర్యం మాత్రమే ఉందన్నారు. ఈ స్థలంపై తమ పూర్వీకులు 1956 నుంచి భూ హక్కు కల్గిన వారన్నారు. ఈ స్థలం కత్తి శ్రావణిది కాదు, నాది అని డాక్టర్ మధుసూదన రావు అంటున్నారని, ఆయనదయితే డాక్యుమెంట్స్ ఎందుకు చూపించలేక పోతున్నారని ప్రశ్నించారు. డాక్టర్ మధుసూదన రావుకు తమ పూర్వీకులు అమ్మినట్టు మీ వద్ద ఉన్న డాక్యుమెంట్స్‌లో ఒక్క సంతకం ఉంటే చూపించాలని ఛాలెంజ్ విసిరారు. ఈసిలో సంతకాలు ఉంటే ఇక్కడ నుంచి వెళ్ళిపోవ డానికి సిద్ధమన్నారు. డాక్టర్ మధుసూదన రావు, ఆయన బావమరిది బొగ్గరపు నాగరాజు భూకబ్జాల భాగోతం త్వరలో బయటపెడతా కాచుకో అని ఆమే సవాలు విసిరారు. 420 పనులు చేయకపోతే వేల కోట్ల ఆస్తులు ఎక్కడనుంచి వచ్చాయో చెప్పాలన్నారు. తమ పూర్వీకులు 5 ఎకరాల 61 సెంట్ల భూమిని కత్తి వీరభద్రారెడ్డి వారసులు కొన్నారని, ఇప్పటికైనా మించిపోయింది లేదు, ఇది నీ పొలము అంటున్నా రు కదా, వారి వద్ద ఉన్న డాక్యుమెంట్స్ తీసుకొని రావాలని, మీడియా ముందే కూర్చొని ఎవరిది న్యాయమో తేల్చుకుందాం, వస్తారా, వచ్చే ధైర్యం లేదా చెప్పండి అని ప్రశ్నించారు. ఇటీవల కర్నూలుకు చెందిన బిజెపి మైనార్టీ నాయకుడు ఫోన్ చేసి ఈ స్థలం డాక్టర్ తనకు అమ్మడం జరిగిందని చెప్పడంతో అమ్మే హక్కు ఆయనకు ఎక్కడిది అని చెప్పడంతో ఫోన్ కట్ చేశారన్నారు. కుటుంబీకులం దరినీ కొడుకును దోషులుగా నిరూపించక పోతే తన పేరు కత్తి శ్రావణిరెడ్డే కాదన్నారు.

సీఎం చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి

విశాలాంధ్ర - సి.బెళగల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి అన్నారు. సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బెళగల్ మండలం పలుకు దొడ్డి గ్రామంలో ఆ గ్రామ పార్టీ నాయకుల ఆధ్వ ర్యంలో శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ తెలుగుదేశం ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరిగింది. ప్రతినెల ఒకటో తేదీన్నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ, దీపం పథకం కింద అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఏడాదికి మూడు గ్యాస్ ఉచిత సిలిండర్లను ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బీఎం చంద్రశేఖర్ సొసైటీ చైర్మన్ చిన్న తిమ్మప్ప, ఎంపీటీసీ ఈరన్న గౌడ్, రాంభూపాల్ రెడ్డి, ఈడిగ హనుమంతు, ధనుంజయ, కొత్తకోట హరి, మీ సేవ రామకృష్ణ, బాలాజీ వెంకటేష్, డిష్ వెంకటేష్, తదితర ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ ఇంచార్జీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు పాల్నారు.

భక్తుల కోసం మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు

విశాలాంధ్ర - బనగానపల్లె : పట్టణ పరిధిలోని ప్రార్థన మందిరాలకు వచ్చే భక్తుల కోసం ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణం అవుకు రహదారిలోని సాయిబాబా ఆలయం లో సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను బిసి రాజారెడ్డి బుధవారం ప్రారం భించారు. ముందుగా ఆలయం వద్దకు చేరుకున్న బీసీ రాజారెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం బిసి రాజారెడ్డి ఉచిత కూలింగ్ వాటర్ ప్లాంట్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ నా తల్లిదండ్రులు కీర్తిశేషులు బీసీ గుర్రెడ్డి, బీసీ లక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఉచితంగా కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. చెప్పిన మాట మేరకు ఇప్పటివరకు బనగానపల్లె పట్టణ పరిధిలోని ప్రార్థన మందిరాలలో ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్స్ ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తులసి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు శ్రీరామ సుబ్రహ్మణ్యం, బలరామయ్య, గాదం శెట్టి వేణుగోపాల్, గుండా శ్రీనివాసులు, వై.మద్దిలేటి రెడ్డి పాల్గొన్నారు.

భూసార పరీక్ష ఆధారంగా ఎరువులను వాడాలి

విశాలాంధ్ర - నందికొట్కూరు : భూసార పరీక్షల ఆధారంగానే రైతులు ఎరువులను వాడుకోవాలని వ్యవసాయ శాఖ ఏడిఏ గిరీష్ అన్నారు. బుధవారం మండలంలోని 10 బొల్లారం, మల్యాల గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం.గిరీష్, మండల వ్యవసాయ అధికారి షేక్షావలి ఆయా గ్రామాల యొక్క రైతు సేవా కేంద్రాల యొక్క సిబ్బంది రైతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్దేశించి రైతులు ఎరువులను భూసార పరీక్ష ఆధారంగా వాడుకోవాలని సూచించారు.

సుపరిపాలనకు తొలి అడుగు ప్రజల్లోకి..

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : సుపరిపాలనలో తొలిఅడుగు - ఇంటింటికి తెలుగుదేశం 8వ రోజున నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుగ్గరాముడు మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, జరుగుతున్న అభివృద్ధి గురించి వివరిస్తూ ముందుకు సాగడం జరిగిందని, అదే విధంగా ప్రజలు వివరించే సమస్యలు పై టీడీపీ యాప్ ద్వారా వారి యొక్క సమస్యలను నమోదు చేయడం జరిగిందని బుగ్గ రాముడు తెలిపారు. 38 వార్డులో ఇంటింటికి వెళ్తూ, ప్రజల ఇళ్లకు ప్రత్యక్షంగా వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేవట్టిన అభివృద్ధి పనులు, అమలవుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత దగ్గరచేసే విధంగా, ప్రజాసమస్యలు వేగవంతంగా పరిష్కరించే దిశగా ముఖ్యపాత్ర పోషిస్తున్న మన నంద్యాల ఎమ్మెల్యే, మంత్రి ఎన్ఎండీ ఫరూక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌ల సహకారంతో 38 వార్డును అన్ని విధాలుగా తనవంతు అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, చిన్న రాముడు, హిమమ్ హుస్సేన్, ఉజార్ బాష, ధనుంజయుడు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె విజయవంతం

విశాలాంధ్ర - నందికొట్కూరు : దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించిన సార్వత్రిక సమ్మె విజయవంతం. ఈ సమ్మెలో భాగంగా నందికొట్కూరు పట్టణంలో పటేల్ సెంటర్ నుంచి పొట్టి శ్రీరాములు సెంటర్ మీదుగా తహసీల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ముందుగా పటేల్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి ర్యాలీగా తహసీల్దార్ ఆఫీస్ వరకు వెళ్లి తహసీల్దార్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి అరుణ్ కుమార్, జిల్లా అధ్యక్షుడు మజీద్ మియా, మదన గోపాల్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కె.గోవిందు, ఆది, తిమ్మన్న, రవణమ్మ పాల్గొన్నారు.

ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర- హొళగుంద: జిల్లాలో అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఎంపీ బస్తి పాటి నాగరాజు అన్నారు. బుధవారం మండల టిడిపి కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య అధ్యక్షతనలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ధనాపురం నుండి హెళగుంద వరకు రోడ్డు అధ్వానంగా ఉన్నదని వెంటనే జిల్లా ఇంచార్జ్ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసు కువెళ్లి రోడ్డు నిర్మా ణానికి కృషి చేస్తానని అన్నారు. నియోజకవర్గ ప్రజలు వలసవెళ్లకుండా చూస్తానని తాగు, సాగు నీరు అందించడానికి ప్రయత్నిస్తానని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి పార్టీ అభ్యర్థులు అధికంగా గెలవడానికి ఇప్పటినుండే టిడిపి కార్యకర్తలు సైనికుల వలె పని చేయాలని పిలుపునిచ్చారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిని ఘన మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఉచిత ఇసుకను అందించడానికి కలెక్టర్‌తో చర్చిస్తా నని అన్నారు. ఆలూరు నియోజకవర్గం ప్రజల సమ స్యలు తీర్చడానికి శాయాశక్తుల కష్టపడతానని ప్రజలు ఎన్నో ఏళ్ల నుండి ఎదుర్కొంటున్న రోడ్డు సమస్యను త్వరలో తీరుస్తామని హామీని ఇచ్చారు. గత ఎన్నికల్లో తాను తిరిగానని రోడ్లు అద్వానంగా ఉన్నాయని వాటి నిర్మాణానికి అధికారులపై ఒత్తిడి తీసుకు వస్తానని కొత్త రోడ్లు నిర్మాణానికి తన వంతు పాటుపడతానని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనసాగించలేరంటూ జగన్ ఎన్నోసార్లు విమర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ముఖ్య మంత్రి తల్లికి వందనం డబ్బులు వేసి అండగా నిలిచారని స్పష్టం చేశారు. జిల్లా టిడిపి అధ్యక్షుడు తిక్కా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలల్లో సూపర్ సిక్స్ పథకాలను కొనసాగిస్తున్నామన్నారు. ఆలూరు నియోజకవర్గం విసభ్య కమిటీ కమిటీ సభ్యులు, పరిశీలకులు ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు, రాష్ట్ర బోయ వాల్మీకి సంక్షేమ కమిటీ చైర్మన్ కప్పట్రాళ్ల బుజ్జమ్మ, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్న ఆట శేషగిరి, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చిదానంద సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో అనంతపురం టిడిపి అధ్యక్షుడు వెంకట శివ నారాయణ యాదవ్, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చిన్నహేట శేషగిరి, కూటమి నాయకులు గోవిందు గౌడ్ పాల్గొన్నారు

ఉచితంగా మందులు పంపిణీ

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వైఎస్ఆర్ నందు శాంతిరామ్ మెడికల్ కాలేజ్, జనరల్ హాస్పిటల్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెడికల్ క్యాంప్‌ను 38వ వార్డు టిడిపి ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు ప్రారంభించారు. ఈ సందర్భంగా బుగ్గరాముడు మాట్లాడుతూ ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంప్ మా వార్డు నందు ఏర్పాటు చేసినందుకు ముందుగా హాస్పిటల్ సిబ్బంది, విజ్ఞాన్ న్యూస్ ఛానెల్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అక్కడికి విచ్చేసిన ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఇలాంటి కార్యక్రమం వార్డు నందు ప్రతినెల ఏర్పాటు చేయడానికి టిడిపి తరుపున పూర్తి సహయ సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు, చిన్న రాముడు, హిమమ్ హుస్సేన్, శాంతిరామ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనానికి మారుపేరు జియో బీపీ పెట్రోల్ బంక్

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: పచ్చదనానికి మారుపేరు జియో బీపీ పెట్రోల్ బంక్ అని అగ్నిమాపక శాఖ అధికారి రామాంజనేయులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కలుగొట్ల రోడ్డులో ఉన్న జియో బీపీ పెట్రోల్ ఐదవ సంవత్సరం ఫౌండేషన్ డే ను పురస్కరించుకొని జియో బీపీ పెట్రోల్ బంక్ అధినేత కామార్తి నాగేశప్ప ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జియో బీపీ పెట్రోల్ ఐదవ సంవత్సరం ఫౌండేషన్ డే కార్యక్రమం నకు ముఖ్య అతిథులు గా ఎమ్మిగనూరు అగ్నిమాపాక శాఖ అధికారి రామాంజినేయులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం జియో బీపీ పెట్రోల్ బంక్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా అగ్నిమాపాక శాఖ అధికారి రామాంజినేయులు మాట్లాడుతూ పచ్చదనానికి మారుపేరు జియో బీపీ పెట్రోల్ బంక్ ఉందన్నారు. అనంతరం జియో బీపీ పెట్రోల్ బంక్ అధినేత కామార్తి నాగేశప్ప మాట్లాడుతూ ముఖ్య అతిథులుగా ఎమ్మిగనూరు అగ్నిమాపాక శాఖ అధికారి రామాంజినేయులు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారని, పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా మొక్కలు నాటడడం జరిగిందన్నారు. జియో బీపీ పెట్రోల్ గాని, డీజిల్ గాని ఎప్పటికప్పుడు అత్యాధునిక టెక్నాలజీతో డెన్సిటీ ఉండడం వల్ల వాహనాలలో రివర్లు, బోర్, చాలా తక్కువగా ఉంటాయని, అన్ని పెట్రోల్ బంక్‌లలో ఒక లీటర్ పెట్రోల్‌కు పది కిలోమీటర్లు వస్తే, మన జియో పెట్రోల్ బంక్ లోని డెన్సిటి ఎక్కువగా ఉండడం వలన పది నుండి పద్నాలుగు కిలోమీటర్లు వస్తుందని తెలిపారు.

ఎల్లార్తి దర్గా దర్శించుకున్న నాయకులు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలోని ఎల్లార్తి దర్గా స్వామివారిని బుధవారం జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆలూరు నియోజకవర్గ నాయకులు ఆధ్వర్యంలో ఎల్లార్తి షేక్షావలి, శాశవలి, మాబు సుభాని, దూది పీర, స్వామివారులను దర్శించుకున్న జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆదోని మండల అధ్యక్షులు గుమ్మల రాజేంద్రలు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వామివారిని దర్శించుకున్నారు. దర్గాను దర్శించుకోవడం వల్ల ఎంతో ఆనందకరం మనసులో ఉన్న బాధను తొలగిపోవడానికి చాలా మంది భక్తులు ఇక్కడ వచ్చి మొక్కలు మొక్కుకుంటున్నారని మన కర్నూలు జిల్లా ప్రజలు గర్వపడాలని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రజలు వివక్షత లేకుండా సమాంతరంగా జీవించి రాజ్యాంగబద్ధంగా ముందుకు నడుస్తూ జై భీమ్ ఎమ్మార్పీఎస్ సంఘం అన్ని విధాలుగా ముందుకు వెళ్లి, ఆర్థిక అసమానతలు తొలగిపోయి ఉన్నత శిఖరాలను అధిగమించాలని మొక్కుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, మున్నా, అశోక్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో